ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 23.02.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నుంచి మూడు రోజుల పాటు మధ్యప్రదేశ్ , బీహార్, అస్సాం రాష్ట్రాల్లో పర్యటిస్తారు.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోది ఈఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమయ్యే "మన్ కీ బాత్" కార్యక్రమం ద్వారా దేశ , విదేశాల్లోని ప్రజలతో తన ఆలోచనలు పంచుకుంటారు.
3. ఢిల్లీ ఎనిమిదో శాసనసభ మొదటి సమావేశాలు రేపటి నుంచి జరుగుతాయి.
4. ఐసిసి పురుషుల ఛాంపియన్స్ ట్రోఫీలో , ఈరోజు దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో జరిగే గ్రూప్ ఎ మ్యాచ్‌లో భారత్, పాకిస్థాన్‌తో తలపడుతుంది.

**MORN. PM - VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నుంచి మూడు రోజుల పాటు మధ్యప్రదేశ్, బీహార్, అస్సాం రాష్ట్రాల్లో పర్యటిస్తారు. మధ్యప్రదేశ్ లోని చత్తర్పూర్ జిల్లాలో నిర్మిస్తున్న భాగేశ్వర్ ధామ్ వైద్య కళాశాల – శాస్త్ర పరిశోధనా సంస్థకు మోదీ ఈరోజు శంకుస్థాపన చేస్తారు. పేద క్యాన్సర్ రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ఈ క్యాన్సర్ ఆసుపత్రిని నిర్మిస్తున్నారు. భోపాల్ లో రెండు రోజుల పాటు జరిగే అంతర్జాతీయ పెట్టుబడిదారుల సదస్సు-2025 ను కూడా ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి - PM-KISAN పథకం 19వ విడతను ప్రధానమంత్రి నరేంద్రమోది రేపు బీహార్ లోని భాగల్ పూర్ లో ప్రారంభిస్తారు. ఈ పథకం కింద వ్యవసాయ భూమి కలిగిన రైతులకు ఏటా మూడు

సమాన వాయిదాల్లో ఆరు వేల రూపాయలు అందుతాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు వీలుగా ఆరోజును కిసాన్ సమ్మాన్ సమారోహ్ గా జరుపుకోనున్నట్లు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖా మంత్రి శివ్ రాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ద్వారా దేశ వ్యాప్తంగా 9.8 కోట్ల మందికి పైగా రైతులకు 22 వేల కోట్ల రూపాయల పంపిణీ జరుగుతుందని ఆయన చెప్పారు. మోదీ ప్రభుత్వానికి రైతు సంక్షేమమే మొదటి ప్రాధాన్యత అని చౌహాన్ పేర్కొన్నారు. PM-KISAN పథకం కింద ఇప్పటి వరకు 11 కోట్ల రైతు కుటుంబాలకు 3.46 లక్షల కోట్ల రూపాయలు పంపిణీ చేసినట్లు మంత్రి వివరించారు. అనంతరం ప్రధానమంత్రి గౌహతిలో జరిగే మెగా ఝూమాయిర్ కార్యక్రమంలో పాల్గొంటారు. అస్సాంలో పారిశ్రామికీకరణ జరిగి తేయాకు పరిశ్రమ మొదలై 200 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం జరుగుతోంది. మంగళవారం గౌహతిలో జరిగే అడ్వాంటేజ్ అస్సాం 2.0 పెట్టుబడులు , మౌలిక సదుపాయాల సదస్సును నరేంద్ర మోదీ ప్రారంభిస్తారు.

**NSD**

**MORN. TB-CAMPAIGN**

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ - క్షయవ్యాధి 100 రోజుల నిర్మూలన ప్రచారంలో దేశ వ్యాప్తంగా ఐదు లక్షల మంది రోగులను గుర్తించింది. ప్రచారంలో పాల్గొన్న 455 జిల్లాల్లో, 3.57 లక్షల మందికి పైగా టిబి రోగులను గుర్తించారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ దాదాపు 10 కోట్ల మందికి పైగా పరీక్షలు జరిపింది. ప్రచారం కింద, 10 లక్షల మందిని ని-క్షయ్ శివిర్ లు ప్రజల ఇళ్లకు వెళ్లి పరీక్షలు చేశారు. మారుమూల ప్రాంతాలకు కూడా వెళ్లి ప్రజలకు పరీక్షలు జరపడానికి , TB సేవలను విస్తరించడానికి 836 ని-క్షయ్ వాహనాలను ఉపయోగించారు. ప్రచారాన్ని ప్రారంభించినప్పటి నుండి , 2.4 లక్షల మంది ని-క్షయ్ మిత్రలు ని-క్షయ్ షపాత్‌ల ద్వారా నమోదు చేసుకున్నారు.

**NSD**

## PM - MANN KI BAAT

ప్రధానమంత్రి నరేంద్రమోది ఈరోజు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమయ్యే "మన్ కీ బాత్" కార్యక్రమం ద్వారా దేశ , విదేశాల్లోని ప్రజలతో తన ఆలోచనలు పంచుకుంటారు. ప్రతి నెలా రేడియోలో ప్రసారమయ్యే ఈ కార్యక్రమంలో ఇది 119వ సంచిక . ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్ లో , AIR న్యూస్ వెబ్సైట్, NewsOnAIR మొబైల్ యాప్ లో ప్రసారమవుతుంది. అలాగే AIR న్యూస్, DD న్యూస్, PMO, ప్రసార మంత్రిత్వ శాఖలకు చెందిన యూట్యూబ్ ఛానల్స్ లో live-stream అవుతుంది. హిందీ ప్రసారం అయిన వెంటనే ఆకాశవాణి ప్రాంతీయ భాషల్లో ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేస్తుంది.

**NSD**

### MORN. DELHI ASSEMBLY SESSION

ఢిల్లీ ఎనిమిదో అసెంబ్లీ తొలి సమావేశాలు రేపటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాన్ని మూడు రోజుల పాటు నిర్వహించాలని ప్రతిపాదించారు. ఢిల్లీ అసెంబ్లీ కి కొత్తగా ఎన్నికైన సభ్యులు సమావేశాల మొదటి రోజునే ప్రమాణ స్వీకారం చేస్తారు. అదే రోజు అసెంబ్లీ స్పీకర్ ఎన్నిక కూడా జరుగు తుంది. సెషన్ రెండో రోజున ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు . గత ప్రభుత్వ పని తీరుకు సంబంధించి కాగ్ నివేదికలను కూడా సమర్పించనున్నారు. కాగా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఎమ్మెల్యే అరవిందర్ సింగ్ లవ్లీ ని ప్రొటెం స్పీకర్గా నియమించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో అరవిందర్ సింగ్ ప్రమాణం చేయిస్తారు.

**NSD**

## TELANGANA- RESCUE OPERATION

తెలంగాణలో, శ్రీశైలం ఎడమ కాలువ ( SLBC) సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మందిని రక్షించడానికి సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. నాగర్ కర్నూల్ జిల్లా , దోమలపెంట సమీపంలో నిన్న ఉదయం సొరంగం పైకప్పు కూలిపోవడంతో ఎనిమిది మంది సొరంగం లోపల చిక్కుకున్నారు. రాష్ట్ర నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , పర్యాటక

శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సంఘటన స్థలంలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. చిక్కుకున్న వారిని ఈరోజు సురక్షితంగా బయటకు తీసుకువస్తారని మంత్రులు ఆశాభావం వ్యక్తం చేశారు. విపత్తు నిర్వహణ , సింగరేణి సంస్థ నుండి సహాయక బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని వారిని సురక్షితంగా బయటికి తీసుకురావడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాయి. అంతకుముందు ఈ సంఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి ఘటన వివరాలను వాకబు చేశారు. ఈ మేరకు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి సహాయ, సహకారాలు అందిస్తుందని మోదీ హామీ ఇచ్చారు.

**NSD**

**MORN. VP JAIPUR VISIT**

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ఈరోజు రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఒక రోజు పర్యటనలో ఉన్నారు. ఈ పర్యటన సందర్భంగా , జైపూర్‌లోని జైపూర్ నేషనల్ యూనివర్సిటీ 14వ స్నాతకోత్సవ వేడుకలకు ధంఖర్ ముఖ్య అతిథిగా హాజరవుతారు.

**NSD**

**IND VS PAK- ICC-CHAMPIONS TROPHY**

ఐసిసి పురుషుల ఛాంపియన్స్ ట్రోఫీలో , ఈరోజు దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో జరిగే గ్రూప్ ఎ మ్యాచ్‌లో భారత్ చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడు తుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 02:30 గంటలకు ప్రారంభం అవుతుంది. రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత జట్టు - బుధవారం బంగ్లాదేశ్‌పై ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి టోర్నీని ప్రారంభించింది. కాగా, కరాచీలో జరిగిన తమ తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్ ను - న్యూజిలాండ్ 60 పరుగుల తేడాతో ఓడించింది. ఎనిమిది జట్లు పాల్గొనే ఈ టోర్నమెంట్‌లో ఈరోజు భారత్ గెలిస్తే సెమీఫైనల్లో తమ స్థానాన్ని దాదాపుగా ఖాయం చేసుకుంటుంది.

**NSD**

**ICC CHAMPIONS TROPHY- AUS VS ENG**

ఐసిసి పురుషుల ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్‌లో , గత రాత్రి లాహోర్, గడ్డాఫీ స్టేడియంలో జరిగిన

గ్రూప్-బి మ్యాచ్ లో ఆస్ట్రేలియా ఐదు వికెట్ల తేడాతో ఇంగ్లాండ్ పై విజయం సాధించింది. ఇంగ్లండ్ నిర్దేశించిన 352 పరుగుల భారీ లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 47.3 ఓవర్లలో 5 వికెట్ల కోల్పోయి 356 పరుగులు చేసి విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 351 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ తరఫున బెన్ డకెట్ 143 బంతుల్లో 165 పరుగులు చేయగా, జో రూట్ 78 బంతుల్లో 68 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా తరఫున బెన్ ద్వార్షుస్ మూడు వికెట్లు తీయగా , ఆడమ్ జంపా, మార్నస్ లాబుస్‌చాగ్నే చెరో రెండు వికెట్లు తీశారు. 136 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న ఆస్ట్రేలేయాను జోష్ ఇంగ్లిస్, అలెక్స్ కారీ అద్భుతంగా ఆడి గెలిపించారు. ఇంగ్లిస్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

**NSD**

**VISHNU MP-I 23.02.2025**

**MORN. PM - VISIT**

Prime Minister Narendra Modi will embark on a three-day visit to Madhya Pradesh, Bihar, and Assam starting today. During the visit, he will lay the foundation stone for the Bageshwar Dham Medical and Science Research Institute in Chhatarpur district, Madhya Pradesh this afternoon. The cancer hospital, equipped with state-of-the-art machines and specialist doctors, will offer free treatment to underprivileged cancer patients. Additionally, the Prime Minister will inaugurate the two-day Global Investors Summit 2025 in Bhopal. Tomorrow, the Prime Minister will travel to Bhagalpur in Bihar, where he will release the 19th installment of the PM KISAN scheme. Over 9.7 crore farmers across the country will receive direct financial assistance totaling more than 21 thousand 500 crore rupees. He will also inaugurate and dedicate various development projects in Bihar.

Prime Minister Modi will then head to Guwahati to attend the Jhumoir Binandini (Mega Jhumoir) 2025 event. The Mega Jhumoir celebration marks 200 years of the tea industry and the beginning of industrialization in Assam. On Tuesday, he will inaugurate the Advantage Assam 2.0 Investment and Infrastructure Summit 2025 in Guwahati.

**<><><> CB/DIPENDRA/0355 HRS**

**MODI - PM KISAN**

Prime Minister Narendra Modi will release the 19th installment of the Pradhan Mantri Kisan Samman Nidhi (PM-KISAN) scheme on Monday from Bhagalpur, Bihar. The scheme provides six thousand rupees annually to landholding farmers in three equal installments. Union Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chauhan said, the day of the release will be celebrated as Kisan Samman Samaroh to create awareness about the schemes of the central and state governments. He said, more than 9.8 crore farmers across the country will receive financial assistance of over 22 thousand crore rupees through Direct Benefit Transfer. Mr Chauhan said that Farmer welfare is the top priority of the Modi government. He said, more than 3.46 lakh crore rupees have been disbursed so far to more than 11 crore farmer families in the country under the PM-KISAN scheme. Mr Chouhan mentioned that Programs will also be organized in 731 Krishi Vigyan Kendras across the country. The Minister said, approximately two and a half crore farmers will join the program physically and virtually.

**<><>DIPENDRA/1405 HRS**

**VISHNU MP-I 23.02.2025**

**MORN. PM - MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the 'Mann Ki Baat' programme on Akashvani at 11 AM today. It will be the 119th episode of the monthly radio programme. The programme will be broadcast on the entire network of Akashvani and Doordarshan, the AIR News website, and the NewsOnAir mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News, DD News, PMO, and the Information and Broadcasting Ministry. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

**<><><> CB/DIPENDRA/0450 HRS**

**VISHNU:: KAMINI MP-I 23.02.2025**

**TELANGANA- RESCUE OPERATION**

In Telangana, rescue activities are underway in full swing to evacuate eight stranded persons from the Tunnel of the Srisailam Left Bank Canal (SLBC). Eight persons were stranded inside the tunnel when a part of roof of the tunnel collapsed near Domalapenta in Nagarkurnool district yesterday morning. State Irrigation Minister Uttam Kumar Reddy and

Tourism Minister J. Krishna Rao is overseeing the rescue operations at the site. The ministers expressed hope that the stranded persons will be brought out safely today. The rescue teams from the disaster management and the Singareni Coal Collieries are already at the site and making all out efforts to bring them to safety. Earlier, Prime Minister Narendra Modi called Telangana Chief Minister Revanth Reddy over phone and inquired about the incident at SLBC tunnel. The Prime Minister assured the Central government's full support to the state government.
**<><><> M S Lakshmi, Hyderabad, MAIL/0625 HRS**

**VISHNU MP-I 23.02.2025**
**MORN. TB-CAMPAIGN**

The 100-day TB elimination campaign by the Ministry of Health and Family Welfare has detected over five lakh tuberculosis (TB) patients across the country. In the 455 districts involved in the campaign, more than 3.57 lakh TB patients have been diagnosed. The Ministry of Health and Family Welfare stated that over 10 crore vulnerable individuals have been screened for the disease. Under the campaign, 10 lakh Ni-kshay Shivirs have helped bring modern TB diagnostic tools closer to people's homes. Further, 836 Ni-kshay Vahans have been deployed to extend the reach of TB services, to ensure coverage in the most remote areas. Since the launch of the campaign, over 2.4 lakh Ni-kshay Mitras have also registered through Ni-kshay Shapaths, which encourages individuals, and community leaders, among others to support TB patients with nutritional baskets, psychosocial and vocational support.
**<><><> CB/BHANU/0446 HRS**

**VISHNU MP-I 23.02.2025**
**MORN. VP JAIPUR VISIT**

Vice President Jagdeep Dhankhar will be on a day long tour to Jaipur, Rajasthan today. During the visit, Mr Dhankhar will preside as the Chief Guest at the 14th Convocation Ceremony of the Jaipur National University in Jaipur.
**<<<>>> CB/BHANU/0411 HRS**

**VISHNU MP-I 23.02.2025**
**MORN. DELHI ASSEMBLY SESSION**

The first session of the eighth assembly of Delhi will begin tomorrow. This session is proposed to be held for three days. Delhi Assembly in a notification stated that the newly elected members of the house will be sworn in on the first day of the session. The election of the Speaker of the Assembly will also take place on the same day. On the second day of the session, Delhi Lieutenant Governor Vinai Kumar Saxena will address the house and the CAG reports related to the work of the previous government will also be presented. Meanwhile, Delhi LG Vinai Kumar Saxena has appointed MLA Arvinder Singh Lovely as pro tem speaker. Mr. Singh will administer the oath to newly elected MLAs.

**<><><> CB/RAHISUDDIEN/0406 HRS**

**VISHNU MP-II 23.02.2025**

**ICC CHAMPIONS TROPHY- AUS VS ENG**

In the ICC Men's Champions Trophy Cricket, Australia emerged victorious by five wickets over England in a high-scoring Group B encounter at the Gaddafi Stadium in Lahore, Pakistan last night. Chasing a daunting target of 352 set by England, Australia cruised to 356 for five in 47.3 overs.

Put in to bat first, England amassed 351 runs in the stipulated 50 overs for the loss of eight wickets. For England, Ben Duckett smashed 165 runs off 143 balls while Joe Root contributed with 68 runs off 78 balls. For Australia, Ben Dwarshuis claimed three wickets, while Adam Zampa and Marnus Labuschagne bagged two wickets each.

Australia’s chase started shakily as they lost four wickets for just 136 runs, leaving them in a precarious position. However, Josh Inglis and Alex Carey combined brilliantly to steer the Kangaroos out of trouble. Inglis played an explosive innings, smashing 120 runs from 86 balls, while Carey supported with a solid 69 runs off 63 balls. Matthew Short also played a crucial role at the top, scoring 63 runs from 66 balls. Inglis was named the Player of the Match. Australia will now take on South Africa on Tuesday while England's next match is against Afghanistan on Wednesday.

**<><><>NET/CB/0527 HRS**

**VISHNU MP-II 23.02.2025**

**IND VS PAK- ICC-CHAMPIONS TROPHY**

In the ICC Men's Champions Trophy, India will take on arch-rival Pakistan in their Group A clash at the Dubai International Stadium this afternoon. The match is set to begin at 02:30 PM Indian Time. India, led

by Rohit Sharma, made an impressive start to their campaign with a commanding six-wicket victory over Bangladesh on Wednesday. On the other hand, defending champions Pakistan were handed a 60-run defeat by New Zealand in their opening match in Karachi. A win for India today would virtually secure their place in the semi-finals of the eight-team tournament, while Pakistan faces a must-win situation to stay in contention for the last four.

India enters the match as clear favorites, having won five of the last six encounters with Pakistan since the 2017 Champions Trophy final. However, Pakistan holds the upper hand in the overall head-to-head record, with 73 One Day International victories compared to India's 57. In the past decade specially since 2015, India have lost only one match against Pakistan that of 2017 Champions Trophy final, while winning seven with one no result.

In the context of One Day Internationals and World Cup encounters, India have been the dominant force, winning 10 out of 13 matches against Pakistan. However, when it comes to the Champions Trophy, Pakistan holds a slight advantage, having won three of their five encounters, while India has secured two victories.

**<><><> MAYUR/NET/CB/0540 HRS**